విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మంగళవారం 7, జనవరి -2025 4 పేజీలు

అబ్దుల్ అజీజ్ నివాసానికి పుదుచ్చేరి ముఖ్యమంత్రి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ : ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఆల్ ఇండియా ఎన్‌ఆర్ కాంగ్రెస్ అధినేత ఎన్. రంగస్వామి ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ నివాసానికి విచ్చేశారు. ముఖ్యమంత్రి ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అజీజ్ నివాసంలో అల్పాహారం సేవించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మీడియాతో మాట్లాడుతూ, తను వక్ఫ్ చైర్మన్‌గా ఎన్నిక కావడంతో ముఖ్యమంత్రికి తనకి ఉన్న సాన్నిహిత్యం వల్ల తనను అభినందించేందుకు యానాంకు వెళ్ళే దారిలో నెల్లూరులోని తన నివాసానికి వచ్చారని అజీజ్ తెలిపారు. అందరం కలిసి అల్పాహారం సేవించామని, చంద్రబాబు ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావటం ఆంధ్ర రాష్ట్ర

ప్రజల అదృష్టమని చంద్రబాబు అడ్మినిస్ట్రేషన్ చాలా బాగుంటుందని రంగస్వామి కొనియాడారని తెలిపారు. కార్యక్రమంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, అబ్దుల్ జలీల్ పాల్గొన్నారు.

పదవులు కాదు, ప్రజాసేవే ముఖ్యం : కిరణ్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మనకు పదవులు శాశ్వతం కాదని, ప్రజాసేవే ముఖ్యంగా పనిచేయాలని మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్ సూచించారు. భారతీయ జనతా పార్టీ ,నెల్లూరు జిల్లా కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. తన హయాంలో నెల్లూరు జిల్లాలో అభివృద్ధి కొరకు తీసుకున్న చర్యలను వివరించారు. నెల్లూరులోని మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశానని,ఆత్మకూరులో వంద పడకల ఆసుపత్రి, రెండు రెవిన్యూ డివిజన్లతో పాటు జిల్లాలో రెండు మున్సిపాలిటీల స్థాపనలను ఆయన ప్రస్తావించారు. నేనూ ముఖ్యమంత్రి హయాంలో చేపట్టిన మెడికల్ కాలేజీ ఆసుపత్రి అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావించారు. పదవులు పొందడం, కోల్పోవడం నుదుటి రాతే తప్ప మన చేతుల్లో లేదని, పదవిలో ఉన్నప్పుడు ప్రజలకు సేవ చేయడమే ముఖ్యమని ఆయన అన్నారు.తనకు ఎమ్మెల్సీ లేదా ఎమ్మెల్యే సీటు ఇవ్వబోతున్నారన్న ప్రచారాన్ని ఖండించారు. తన హోదాకు తగిన ప్రశ్నలు అడగాలని సూచించారు. "జీవితంలో ఏ పదవి శాశ్వతం కాదు, కేవలం 'మాజీ' అనేది మాత్రమే శాశ్వతం" అని చమత్కరించారు.తగిన సమయంలో బీజేపీ నాయకులుగా ప్రజల

2

ప్రజాసమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించండి : కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రెవెన్యూ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్వో ఉదయభాస్కర్‌రావు,జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, జడ్పీ డిప్యూటీ సిఇవో మోహన్‌రావు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. దివ్యాంగుల సంక్షేమశాఖ కార్యాలయం పరిధిలో వున్న ట్రైసైకిళ్ల కర్మాగారాన్ని తిరిగి పునరుద్ధరించాలని నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి ఆధ్వర్యంలో వికలాంగులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. నెల్లూరులో వున్న ట్రైసైకిళ్ల కర్మాగారం నుంచి ట్రైసైకిళ్లు తయారుచేసి జిల్లాతో పాటు ఇతర జిల్లాల్లోని వికలాంగులకు అందించేవారని, గత కొంతకాలంగా ఇక్కడ తయారీని నిలుపుదల చేసినట్లు చెప్పారు. దివ్యాంగుల కార్పొరేషన్ అధికారులు తమను చులకనభావంతో చూస్తున్నారని, ఉద్దేశపూర్వకంగా ఇక్కడ సైకిళ్లను తయారు చేయడం లేదని, వెంటనే ట్రైసైకిళ్ల కర్మాగారాన్ని వినియోగంలోకి తీసుకొచ్చి వికలాంగులకు సహాయం చేయాలని కోరారు.

బదిరులు జిల్లా కలెక్టర్‌ను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 247 అర్జీలు

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 247 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 138, మున్సిపల్‌శాఖకు సంబంధించి 21, సర్వేకు 17, పంచాయతీరాజ్ శాఖకు 14, సివిల్ సప్లయిస్‌కు విభాగానికి సంబంధించి 8 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ, హౌసింగ్ పీడీలు నాగరాజ కుమారి, వేణుగోపాల్, ఎస్‌సి, బిసి,ఎస్టీ వెల్ఫేర్ అధికారులు శోభారాణి,వెంకట లక్ష్మమ్మ ,పరిమళ , డిటిసి చందర్, డిఇఓ బాలాజీ రావు, పిడి డ్వామా గంగా భవాని, డిఎంహెచ్‌ఓ సుజాత, డీసీఓ గుర్రప్ప,ఎలక్ట్రికల్, ఆర్‌అండ్ బి పంచాయత్ రాజ్ ఆర్ అండ్‌బి ఎస్‌ఈలు పలువురు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

త్వరలో మినీ స్టేడియంకు మహర్దశ :కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర -కావలి : క్రీడాకారులకు తన వంతు సహకారం అందిస్తానని, యువత క్రీడల వైపు ఆసక్తి చూపాలని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణంలోని మినీ స్టేడియంలో కావలి స్పోర్ట్స్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కావలి నియోజకవర్గ మరియు జలదంకి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. స్టేడియంకు విచ్చేసిన ఆయనకు టోర్నమెంట్ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. సరదాగా కాసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. టాస్ వేసి ఆటను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో మినీ స్టేడియంకు మహర్దశ పట్టనుందని తెలిపారు. శాప్ అధికారులు రావడం జరిగిందని, స్టేడియంకు అవసరమైన పనుల కొరకు డిపిఆర్ లు తయారు చేయడం జరిగిందన్నారు. స్టేడియంను చదును చేయడానికి, అవసరమైన మట్టి తోలకాలకు సంబందించిన ఖర్చులు తాను భరిస్తానని అన్నారు. వాకర్స్ కు ఇబ్బందులు తలెత్తకుండా వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరమన్నారు. ఎక్కడ చెమట చిందుతుందో అక్కడ విజయం దరి చేరుతుందన్నారు.

ఎర్రచందనం స్మగ్లింగ్ నివారణకు చర్యలు

పెంచలకోనలో ఫారెస్ట్ యాంటీ స్మగ్లింగ్ ట్రాక్సఫోర్స్ తిరుపతి ఎస్పీ సమావేశం

విశాలాంధ్ర-రాపూరు: ఎర్రచందనం స్మగ్లింగ్ నివారణకు చర్యలకు శ్రీకారం చుట్టారు. తిరుపతి ఎర్ర చందనం యాంటీ స్మగ్లింగ్ ట్రాక్స్ ఫోర్స్ ఎస్పీ,పి.శ్రీనివాస్,డి ఎస్పి లుజి.బాలిరెడ్డి, వి.శ్రీనివాసుల రెడ్డి, ఎసిఎఫ్ జి.శ్రీనివాస్,ఎఫ్‌ఆర్‌ఓ ఎం.మురళీకృష్ణ,ఆర్ ఐ కె.సురేష్ కుమార్ రెడ్డి,ఆర్ ఐ కె.కృపానంద్,ఆర్‌ఎస్‌ఐ సి.వినోద్ కుమార్ టీమ్ సోమవారం రాపూరు మండలంలో పెంచలకోనకు విచ్చేశారు. తిరుపతి ట్రాక్స్ ఫోర్స్ ఎర్రచందనం స్మంగ్లింగ్ నివారించే అందుకు స్పేషల్ ట్రాక్స్ ఫోర్స్ ఎర్రచందనం ఉన్న టువంటి జిల్లాల్లో పాత కడప,తిరు పతి, చిత్తూరు, నెల్లూరు జిల్లా పరి ధిలో ఎర్ర చందనాన్ని నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తిరుపతి ట్రాక్స్‌ఫోర్స్ ఎస్‌పి టీమ్‌తో రాపూరు రెంజ్ పరిధిలోని పెంచల కోన ప్రాంతానికి వచ్చారు. రాపూరు రేంజ్‌లో ఎర్రచందనం ప్రాంతంలో పనిచేసే సిబ్బంది బిట్ అధికారులు,సెక్షన్ అధికారు లు,రెంజ్ అధికారులు,బెస్ క్యాంప్ ప్రోడక్షన్ ట్రైక్ ఫోర్స్,రెడ్ స్యాండిల్ పర్యవేక్షక అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌ను ఎలా అరికట్టాలని ఎర్రచందనం స్మగ్లిం చేసే దారులు,ఎక్కడ ఎర్రచందనం నరికేందుకు ఆస్కారం వున్నదని కోఆర్డినేటర్ సమావేశం నిర్వహించినట్లు రాపూరు రెంజ్ అధికారి రవీంద్రబాబు తెలియజేసారు.ఎక్కడెక్కడ ఎర్రచందనం లోడింగ్ పాయింట్, దారులేంటి అని రెంజ్ సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. సిబ్బంధికి రాజకీయ పరంగా,లోకల్‌గా కాని,సమస్యలు వున్నా తెలియజేయాలని సూచించారు. పాత ఎర్రచందనం స్మగ్లర్లు వారికి సహయపడేవారిపై, కూలీలపై నిఘా వుంచాలని, కూంబింగ్ నిర్వహించాలని ఎస్పి ఆదేశించారు.

అనుమతుల మేరకే భవన నిర్మాణాలు చేపట్టండి- కమిషనర్ సూర్య తేజ

విశాలాంధ్ర -నెల్లూరు టౌన్ : పరిధిలోని అన్ని డివిజన్లలో అనుమతుల మేరకే భవన నిర్మాణాలు చేపట్టాలని, అతిక్రమించిన వాటిని తప్పనిసరిగా తొలగిస్తామని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ హెచ్చరించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ సూర్యతేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం సూచించిన నిర్మాణ నిబంధనల మేరకు, అనుమతించిన వరకు మాత్రమే ఎలాంటి నిర్మాణాలైనా చేపట్టాలని సూచించారు. భవన నిర్మాణ అనుమతులను కేవలం 24 గంటల్లోనే మంజూరు చేస్తున్నామని, నిర్మాణం అవసరమైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ సూచించారు. నిబంధనలను, నిర్దేశించిన అనుమతులను ఉల్లంఘించిన వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని, ఆయా నిర్మాణాలను కూల్చి వేస్తామని కమిషనర్ హెచ్చరించారు. నగరపాలక సంస్థ భవన నిర్మాణ అనుమతులతో పాటు ఫైర్, విద్యుత్, ఇతర ప్రభుత్వ విభాగాల అనుమతులతో పాటు ప్రధానంగా ఆక్యుపెన్సి సర్టిఫికెట్ లేకుండా వ్యాపార వాణిజ్య వ్యవహారాలకై నిర్మాణం పూర్తి చేసుకున్న భవనాలను వినియోగించకూడదని కమిషనర్ స్పష్టం చేశారు. అలాగే నగరపాలక సంస్థ పరిధిలోని పార్కులను శుభ్రంగా నగర ప్రజలకు ఆహ్లాదముగా ఉండునట్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఇంజనీరింగ్, అడిషనల్ డైరెక్టర్ హార్టికల్చర్ ప్రదీప్ కుమార్ వారికి ఆదేశాలు జారీ చేశారు.నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక సమస్యలను కమాండ్ కంట్రోల్ విభాగంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కి ఫోన్ ద్వారా తెలియజేస్తే తక్షణమే స్పందించి ఫిర్యాదును పరిష్కరించేందుకు కృషి చేస్తామని కమిషనర్ సూర్యతేజ తెలిపారు. ప్రజా సమస్యల

పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం విలేకరులతో కమిషనర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారులు తమ సమస్యలను 94940 18118 నెంబరుకు వాట్సప్ ద్వారా లేదా 0861-2356777, 0861-2316777 హెల్ప్‌లైన్ నెంబర్లకు ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల లోపు తెలియజేయాలని కోరారు.అందుకున్న ఫిర్యాదులను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియచేసి తక్షణమే సదరు సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని కమిషనర్ తెలిపారు. విభాగాల వారీగా అడ్మినిస్ట్రేషన్-2, ఇంజనీరింగ్ - 17, హౌసింగ్ - 7, పబ్లిక్ హెల్త్ - 4, టౌన్ ప్లానింగ్ - 14, పెన్షన్ -2, మొత్తం 46 ఫిర్యాదులను అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్, సిటీ ప్లానర్ హిమబిందు, డాక్టర్ చైతన్య,, ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

పదవులు కాదు, ప్రజాసేవే ముఖ్యం : కిరణ్ కుమార్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ముందుకు వస్తామని, జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్ విభజన త్వరలోనే జరగనున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శీపరెడ్డి వంశీధర్ రెడ్డి, జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సన్నపురెడ్డి సురేష్ రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు ,వాకాటి నారాయణరెడ్డి,బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భరత్ కుమార్ యాదవ్ ,ఆంజనేయ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పెంచలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు యరాబోలు రాజేష్, యశ్వంత్ సింగ్, ఇండ్ల రాఘవేంద్ర , మండ్ల ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శిలు పరుశురాం, దాసరి ప్రసాద్,చిలకా ప్రవీణ్, గుత్తా అశోక్ నాయుడు, ప్రసాద్, పొట్లూరు శ్రీనివాసులు, ముక్కు రాధాకృష్ణ గౌడ్, మల్లీ రవి ,పద్మ, చిలకల ప్రవీణ్ రెడ్డి, రాములు ,ధనుష్, పిడుగు లోకేష్ ,ముని, తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయ వస్తువులతో భోగిమంటలు వేద్దాంపర్యావరణాన్ని కాపాడుదాం :సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, బ్లాక్ బోర్డు మిత్రమండలి ప్రతినిధులు రూపొందించిన ప్రచార పత్రాలను సోమిరెడ్డి విడుదల చేశారు. సర్వశుభాల కోసం భోగి మంటలు వేయడం మన సంప్రదాయంతాటి ఆకుతో పాటు పిడకలు, చాటలు, గంపలు, చీపుర్లు, మంచాలు లాంటి పాత వస్తువులనే భోగి మంటల్లో వేయాలిటైర్లు, ట్యూబులతో పాటు ప్లాస్టిక్ తో చేసిన చీపుర్లు, చాటలు, గంపలు, రబ్బరు, చర్మంతో చేసిన చెప్పులు, టెర్లిన్ సిల్క్ వస్త్రాలు భోగి మంటల్లో వేస్తే గాలి, నీరు, నేల ప్రమాదభరిత కాలుష్యంలో చిక్కుకుంటాయి.ఆ కాలుష్యం కారణంగా టీబీ, చర్మ వ్యాధులు, నేత్ర సంబంధిత సమస్యలతో పాటు ప్రాణాంతక కేన్సర్ సోకే ప్రమాదముంది.చిన్నారులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆకాలుష్యం అత్యంత ప్రమాదకరం పర్యావరణాన్ని కాపాడుకోవడాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో శాఖవరపు వేణుగోపాల్, డాక్టర్ కె.శ్యాం ప్రసాద్ శశాంక్, నరసాపురం ప్రసాద్, కోలా రవీంద్రబాబు, గోరంట్ల శేషయ్య, షేక్ మహమ్మద్ గౌస్, కె.రామరాఘవయ్య, షేక్ గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి నల్లారితో మంత్రి ఆనం భేటీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :నెల్లూరు ఆర్ అండ్ బి అతిథి గృహంలో మాజీ ముఖ్యమంత్రి, భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని సోమవారం మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి.పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు నెల్లూరు విచ్చేసిన కిరణ్ కుమార్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయ స్వాగతం పలికిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో వారి క్యాబినెట్లో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసిన ప్రత్యేక అనుబంధం వారితో ఉంది గోదావరి, కృష్ణా జలాల పంపకం, సాగునీటి విషయాలపై ఇరువురం ప్రత్యేకంగా చర్చించాం నెల్లూరుకు వచ్చినప్పుడు వారిని కలవడం నా బాధ్యతగా భావిస్తున్నానువారికి ప్రత్యేకఅభినందనలుఅని మంత్రి ఆనం రామనారాయణరెడ్డిఅన్నారు.

మంత్రి ఆనంను కలిసిన కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర -కావలి :రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారా యణ రెడ్డిని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సోమవారం నెల్లూరు లోని మంత్రి కార్యాలయంలో కలిశారు. కొండబిట్రగుంట, ఇతర దేవస్థానాల్లో చేపట్టవలసిన పలు కార్యక్రమాలను ఆయన మంత్రికి వివరించారు. కావలి నియోజకవర్గంలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించవలసిందిగా మంత్రిని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించారు..

ఇళ్లు కేటాయించలేదు..టీడ్కో లబ్ధిదారులు వాయిదాలు కట్టాలంటా.!

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: టీడ్కోఇళ్ల లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించకుండానే బ్యాంకర్లు లోను వాయిదాలు చెల్లించమని ఇబ్బంది పెడుతూ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేస్తున్నారు. ఇళ్లు కేటాయించి ఇళ్ళల్లో చేరే వరకు లబ్ధిదారులను బ్యాంక్ లోను వాయిదాల నుంచి మినహాయింపు ఇవ్వమని మాజీ కార్పొరేటర్, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ మున్సిపల్ కమిషనర్ ని కలిసి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఉచ్చి కమిషనర్ కి వివరిస్తూ లక్షల రూపాయలు డబ్బులు కట్టిన వారికి కూడా వైసిపి ప్రభుత్వంలో ఇళ్లను కేటాయించకుండా పథకాన్ని నిర్వీర్యం చేశారని, వైసిపి నిర్వాకం వల్ల పేద లబ్ధిదారుల అన్యాయమై పోయారని వివరించారు.ఇళ్లు పూర్తి చేసి చేరక ముందే బ్యాంకర్లు వాయిదాలు కట్టమని వత్తిడి చేసి లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేస్తున్నారన్నారు. అప్పటి వరకు లబ్ధిదారుల మీద ఒత్తిడి లేకుండా బ్యాంకర్లకు ఆదేశాలు ఇవ్వమని కమిషనర్కివివరించారు.

ఉద్యోగ ఉపాధ్యాయుల బకాయిలను విడుదల చేయాలి : ఎస్టీయు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :నెల్లూరు జిల్లా ఎస్టియు మధ్యంత్ర కౌన్సిల్ సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కందుకూరు నందు ఎస్టియు జిల్లా అధ్యక్షులు వై అశోక్ బాబు అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్టియు కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సంగమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమానికి ముగ్గురు వ్యక్తులు వీణా విజయరామరాజు, చెన్నుపాటి లక్ష్మయ్య, సింగరాజు రామకృష్ణ పేర్లను గుర్తించుకోవాలని, సంఘ నిర్మాణం పటిష్టంగా ఉండాలంటే సరైన నాయకత్వం ఉండాలని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన ఆర్థిక బకాయిలను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని, 12వ పిఆర్సి కమిటీ వేయాలని, ప్రస్తుతం ప్రభుత్వం చాలా హడావుడిగా యాపుల భారాన్ని పెంచుతుందే గాని, తగ్గించే ఏర్పాటు చేయటం లేదని, ఉపాధ్యాయులను బోధన కే పరిమితం చేయాలని, ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి ఖచ్చితమైన విషయాలను పరిగణలకు తీసుకొని అందరికీ ఆమోదయోగ్యంగా ఉండే విధంగా జరపాలని అన్నారు. నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాజ మనోహర్ గురించి మాట్లాడుతూ సంఘం కోసం నిరంతరం శాయశక్తుల ప్రయత్నం చేసిన వ్యక్తిని, ఆయన సేవలు ఎప్పుడు ఉండాలన్నారు. ఎన్నికల పర్యవేక్షణ అధికారిగా వచ్చిన తిరుపతి జిల్లా అధ్యక్షుడు కే.రమేష్ బాబు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రధాన కార్యదర్శిగా ఉన్న రాజ మనోహర్ ఉద్యోగ విరమణ చేయటం వలన ఆ పదవిని కె నరసింహాని ప్రధాన కార్యదర్శిగా, జిల్లా ఆర్థిక ఆద ర్శంగా పి సుమన్‌ను , నెల్లూరు నగర కార్పొరేషన్ కార్యదర్శిగా వెంకటసుబ్బైన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కందుకూర్ జోన్ కన్వీనర్ జి వెంకటేశ్వర్లు, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు, రాష్ట్ర కౌన్సిలర్ పి కిష్టయ్య కే కృష్ణ, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆర్థిక కమిటీ సభ్యులు ఏడుకొండలు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.సురేష్ బాబు ఉపాధ్యాయ వాణి కన్వీనర్ మాల్యాద్రి, జిల్లా నాయకులు ఎస్ ప్రవంతి, ఎస్.కె.అబిబుల్లా, సిహెచ్ వి రమణ మూర్తి, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన ,ఆర్థిక కార్యదర్శులు, కార్యకర్తలు అభిమానులు, శ్రేయోభిలాషులు, పాల్గొన్నారు.

ఆటల పోటీలలో విజేతలగా నిలిచిన గాయత్రి కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ :కందుకూరు రెవిన్యూ డివిజన్ లో 6వ తేదీ కందుకూరు టి ఆర్ ఆర్ జూనియర్ కళాశాల మైదానంలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ వారి ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్ర నెల్లూరు సౌజన్యంతో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ జరిగింది. ఈ స్పోర్ట్స్ మీట్‌లో శ్రీ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. కోకో విభాగంలో కందుకూరు డివిజన్లో శ్రీ గాయత్రీ విద్యా పరిషత్ డిగ్రీ కళాశాల అమ్మాయిలు విన్నెర్స్‌గా నిలిచారు. 100 మీటర్ల పరుగు పందెంలో విన్నర్ మరియు రన్నర్ ల గా నిలిచిన మా విద్యార్థులు కాపురి వసంత కుమార్ బీకాం ఫైనల్ ఇయర్ మరియు రన్నర్ గా కార్తీక్, షాట్ ఫుట్ విభాగము నందు విన్నెర్స్ గా నిలిచినటువంటి మా విద్యార్థి కాపూరి వసంత కుమార్ మరియు మహిళల షాట్ ఫుట్ విభాగమునందు విన్నెర్స్ గా నిలిచినటువంటి మా ఫస్ట్ బీసీఏ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్) విద్యార్థిని ఓసిపల్లి నీలిమ.విన్నర్స్ గా నిలిచిన మా విద్యార్థినీ, విద్యార్థులను నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో బంగారు పతకము, ప్రశంసా పత్రము మరియు కప్పు బహుకరించారు. అద్భుత విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్. రామకృష్ణారావు , డైరెక్టర్ సిహెచ్ భరద్వాజ్ మరియు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పోలిశెట్టి గీతా శ్రీనివాస రావు అభినందించారు.

తెలుగు భాష అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలనుఅభినందనలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: తెలుగు భాష అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినందిస్తున్నామని శ్రీ తిక్కన్న మహాకవి లలిత కళా పీఠము అధ్యక్షులు శిరోమణి శర్మ అన్నారు.సోమవారం ఆదిశంకర ధ్యాన మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో తెలుగు భాషాభివృద్ధికి తీసుకునే చర్యలుఅభినందనీయం.తెలుగుభాషాభివృద్ధికి రెండు రాష్ట్రాలు మాతృభాషలోనే విద్యాభ్యాసము చేసేలా చర్యలు తీసుకోవాలని, ఇతర రాష్ట్రాలలో దేశాలలో, తెలుగు వారి కోసం, ప్రత్యేక భాష కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలుగు భాష చదివేవారికి ఉద్యోగాలలో, ఉన్నత చదువుల్లో, ప్రాధాన్యత ఇవ్వాలని, తెలుగు భాషను ప్రోత్సహించెందుకు స్వచ్ఛంధ సంస్థలు, అధికారులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వానికి, పూర్తిగా సహకరించాలని, ఆయన విజ్ఞప్తి చేశారు. తెలుగు భాష అభివృద్ధికి, కృషిచేసిన, చల్లంచర్ల భాస్కర్ రెడ్డి, నెల్లూరు జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాతూరి అన్నపూర్ణ, తెలుగు భాష ఉద్యమ నేత కొండమ్మ, చీమకుర్తి వెంకటేశ్వరరావు, నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు జయప్రకాష్ ,ఫాతిమా,మైపాడు రాజా, సుభద్రా దేవి,అరుణసందడిలనుఘనంగాసత్కరించారు.

సంక్షేమ వసతి గృహాల సమస్యల పరిష్కారం ఎప్పుడు- ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: అఖిల భారత విద్యార్థి సమాఖ్య నెల్లూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కలెక్టర్‌కు స్పందన కార్యక్రమంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో అనేక సమస్యలు విలయతాండవం చేస్తున్న జిల్లా సంక్షేమ వసతి గృహాల అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం వారి చేతకాని పరిపాలనకు నిదర్శనమని ఆయన తెలిపారు .ముఖ్యంగా నెల్లూరు నగరం నడిబొట్టున ఉన్నటువంటి కొండాయపాలెం గేటు సాంఘిక సంక్షేమ కళాశాల బాలుర వసతి గృహంలో సమస్యలు విలయతాండవం చేస్తున్న కూత వేటు దూరంలో ఉన్నటువంటి ఏబిసిడబ్ల్యు కూడా స్పందించకపోవడం చాలా బాధాకరమైన విషయం అని ఆయన తెలిపారు. ప్రభుత్వం కొన్ని లక్షల రూపాయలు వెచ్చించి పేద విద్యార్థులకు, వారి ఉన్నత భవిష్యత్తుకు బాసటగా ఉంటుందన్న ఉద్దేశంతో కొండాయపాలెం గేటు వద్ద గల బాలుర వసతి గృహాన్ని ఏర్పాటు చేస్తే నాటి నుంచి ఆ వసతిగృహంలో మౌలిక వసతులు పర్యవేక్షణ లోపం వలన దీనస్థితికి చేరుకున్నాయి. ఈ కారణంగా ప్రతి సంవత్సరం విద్యార్థులు ఆ వసతి గృహంలో చేరే వారి సంఖ్య తగ్గుకుంటూ వచ్చింది అని ఆయన తెలిపారు. చాలామంది విద్యార్థులు అక్కడి నుంచి వెళ్లి ఎస్టీ, బీసీ వసతి గృహాల్లో చేరటానికి మొగ్గు చూపుతున్నారు తప్ప ఆ వసతి గృహంలో మాత్రము ఉండడానికి సాహసం చేయడం లేదు. పైపెచ్చు అక్కడి హాస్టల్ వాతావరణ పరిస్థితి సరైనటువంటి పరిశుభ్రత లేకపోవడం వలన విద్యార్థులు ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తుతూ ఉన్నాయి. కావున దీనిపై కలెక్టర్ స్పందించి ఆ పేద విద్యార్థులకు న్యాయం చేయవలసిందిగా కోరుకుంటున్నాము అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు పవన్ కిషోర్ నగర కార్యదర్శి శివమ్ వర్మ నాయకులు సోహెల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలాలు అడుగెంటుతున్నాయ్..పర్యావరణాన్ని కాపాడాలి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు, :నెల్లూరు జిల్లాలోని ముత్తుకూరు మండలంలో పరిశ్రమలు అధికంగా రావడం వల్ల భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటుతున్నాయని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సభ్యుడు శ్రీరాములు వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ముత్తుకూరు మండలంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న పరిశ్రమలకు నీరు లేకపోయినా బోర్ల ద్వారా నీళ్లను తోడేస్తున్నారని దీనివల్ల ఈ ప్రాంతంలో నీళ్లు లేక అవస్థలు పడుతున్నారని చెప్పారు. ముత్తుకూరు మండలంలో ఉన్న పారిశ్రామిక వేత్తలకు, అధికారులకు వాల్టా చట్టం ఉందని మర్చిపోయారని గుర్తు చేశారు. గతంలో పది అడుగుల్లో నీరు వచ్చే ముత్తుకూరు మండలంలో ప్రస్తుతం 70 అడుగులు తవ్విన నీరు చెప్పారు. బోర్ల ద్వారా ప్రైవేటు వ్యక్తులు నీరును తోడేసి పరిశ్రమలకు అమ్మేస్తున్నారని ఆరోపించారు. భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటడంవల్ల పర్యావరణం, వాతావరణ కాలుష్యం పూర్తిగా దెబ్బతింటుందని దీనిపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని జరిగిందన్నారు. వారు స్పందించి ఈ ప్రాంతంలో భూగర్భ జలాలను పరిశీలించేందుకు సెంట్రల్ ఎన్విరాన్మెంట్, పొల్యూషన్, భూగర్భ జలాల అధికారులు స్పందించి దీనిపై సమగ్ర రిపోర్టు ను అందించేందుకు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం కు ఆధారాలతో సహా తీసుకొని రమ్మని పిలవడం జరిగిందన్నారు.ముత్తుకూరులో ఏర్పాటు చేసిన పరిశ్రమల్లో స్థానికంగా ఉన్న వారికి ఒక్కరికి కూడా పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వలేదని చెప్పారు. ఈ సమావేశంలో కురు మండలానికి సంబంధించిన వేణుగోపాల్, కె నాగయ్య, జయరాం, ముంగర మస్తాన్, వేణుగోపాల్, మధు తదితరులు పాల్గొన్నారు.

పడకేసిన పారిశుధ్యం.. అనారోగ్య పాలవుతున్న ప్రజానీకం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీలో కుప్పం తోట్లల్లో చెత్తాచెదారం దర్శనమిస్తోంది. చెత్త, పందులు,కుక్కలు, ఆవులతో కంపుకొడుతోంది. కుప్ప తోట్ల దగ్గర వున్న ఇండ్ల ముందు చెత్తతో విష జ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నారు. పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మీకి తెలియజేసినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పట్టించు కోవడం లేదనే విమర్శలున్నాయి. సముదాయాలుపారిశుధ్యం లోపం వలన అనారోగ్యంతో బాధపడుతున్నారు. పంచాయతీ కార్యదర్శి స్పందించి ప్రజల అరోగ్య రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని.పారిశుధ్య పనులు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

రైతులకు రుణాలు మంజూరులో ఇబ్బందులు తొలగించాలి

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : రైతులకు రుణాలు మంజూరులో ఇబ్బందులు తొలగించాలని బహు జన ప్రజా సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది ఇర్ల వెంకట రమణయ్య కోరారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజా సమ స్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొని జిల్లా రెవెన్యూ అధికారి ఉదయ భాస్కర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వ్యవసాయం సాగు, ఉద్యానవన పంటలు పండించే రైతు లకు బ్యాంకు రుణాలను క్రాప్‌లోన్లు మంజూరు చేసే క్రమంలో రైతులకు ఇబ్బంది లేకుండా బ్యాంకర్లు సహకరిం చాలని కోరారు. సకాలంలో రుణాలు అందించి రైతాంగ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి బీసీ ఐక్యత భవన్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్, కోవూరు బాబురావు అంకయ్య పాల్గొన్నారు.

పట్టణంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక పట్టణంలోని దిలార్ భాయ్ వీధి బ్రాహ్మణ వీధిలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ పనులు నిర్వహించారు ఈ సందర్భంగా సైడ్ కాలువలు శుభ్రపరిచి బ్లీచింగ్ చల్లారు విధులను శుభ్రపరిచారు ఈ సందర్భంగా ఇన్చార్జి ఈవో కరిముల్లా మాట్లాడుతూ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు నీటి నిలువలు లేకుండా చూసుకోవాలన్నారు చెత్తను పంచాయతీ వారు సూచించిన ప్రదేశంలో వేసి సిబ్బందికి సహకరించాలన్నారు.

ముక్కోటి ఏకాదశి పోస్టర్ ఆవిష్కరించిన కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర -కావలి :కావలి పట్టణం బృందావనం కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించనున్న ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలకు సంబంధించిన పోస్టర్ ను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు ఆవిష్కరించారు.. శనివారం బృందావనం కాలనీలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఆలయ కమిటీ సభ్యులతో కలసి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనవరి 10వ తేదీ శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినమని, ఇది చాలా శుభకరమైన రోజని, విష్ణుమూర్తికి ప్రీతికరమైన రోజని తెలిపారు. ముక్కోటి ఏకాదశి పర్వదినం రోజున ఉపవాసం చేస్తూ, ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. బృందావనం కాలనీలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి పెద్ద ఎత్తున భక్తులు విచ్చేస్తుంటారని, కార్యక్రమాలు కూడా విశేషంగా దేవస్థానం వారు చేయడం జరుగుతుందని తెలిపారు. ముక్కోటి రోజున స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఎమ్మెల్యే కోరారు.

వైభవంగా కమ్మవారి సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర -కావలి : కావలి కమ్మవారి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు - వనభోజన మహోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాలేపాటి రవీంద్ర నాయుడు, మాలేపాటి భాను హాజరయ్యారు.ఈ సందర్భంగా అతిరధమహారధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించారు. చిన్నారులు ప్రదర్శించినటువంటి నృత్య ప్రదర్శనను తిలకించారు. కమ్మవారి సేవా సమితి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అలాగే విద్యలో రాణించినటువంటి విద్యార్థులకు స్కాలర్షిప్ ను అందించారు.అత్యధిక సంఖ్యలో పాల్గొన్నటువంటి కమ్మ సోదరీ సోదరీ మణులను ఉద్దేశించి మాలేపాటి భాను మాట్లాడుతూ మాలేపాటి వంశ సహాయ సహకారాలు కమ్మవారి సేవా సమితికి ఎల్లప్పటికీ ఉంటాయన్నారు. మనమంతా కలిసికట్టుగా ఉండాలని, ఈ సందర్భంగా అందరికీ సంక్రాంతి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రభుత్వ భూములు దురాక్రమణ

నకిలీ పట్టాలతో రెచ్చిపోతున్న ఆమణదారులు

అయోమయంలో లబ్ధిదారులు

విశాలాంధ్ర-ఉదయగిరి : పట్టణం సమీపంలో నూతనంగా బైపాస్ రోడ్డు రావడంతో పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని అధికార పార్టీ నాయకులు దురాక్రమనకు పాల్పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ జాతీయ రహదారి రావడంతో ఒక్కసారిగా పట్టణ శివారు ప్రాంతంలోని భూము లకు గిరాకి పెరిగింది దీంతో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను రాత్రికి రాత్రి ఎక్స్ లెటర్లతో చదును చేస్తూ దురాక్రమనకు ప్రయత్నిస్తున్నారు. కోర్టులో ఉన్న భూములను సైతం ఆక్రమించేందుకు దుస్సాహసం చేయడం పట్ల పలువురు పట్టణవాసులు పెదవి విరిస్తున్నారు. అధికార పార్టీ నాయకులు కావడంతో మండల రెవెన్యూ అధికారులు వారిపై చర్యలు తీసుకునేందుకు వెనకాడుతున్నారని ఆరోపణలు వెలువెత్తుతు న్నాయి. మండల పరిధిలోని కొండాయపాలెం పరిధిలో వేలాది ఎకరాలు భూములు కబ్జాకు గురైన మండల అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది. గతంలో ఓవిఆర్ఓ రెవెన్యూ రికార్డులు తారుమారు చేసి యదేచ్ఛగా ప్రభుత్వ భూములు ఇళ్ల స్థలాలు అన్హరులకు కట్టపెట్టా రని ఆరోపణలు ఉన్నాయి. ఇష్టానుసారం నకిలీ పట్టాలను సృష్టించి అమాయక రైతులను భయాందోళన గురిచేసి వారి భూములను ఆక్రమి స్తున్నారని బాధితులు వాపోతున్నారు. మండలంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనా ర్టీల పొలాలను సైతం ఎంపిక చేసుకొని యదేచ్ఛగా ఆక్రమణకు గురి చేస్తున్నారు. ఈ విషయం పలుమార్లు జిల్లా అధికారులకు స్థానిక రెవిన్యూ అధికారులకు మొరపెట్టుకున్న ఫలితం లేదని బాధితులు వాపోతున్నారు. ఉద్యోగస్తుల కుటుంబాలకు మైనర్లకు వివాహం కాని వారికి ప్రభుత్వ భూమిని కట్టబెట్టిన దాఖలాలు ఉన్నాయి జిల్లా అధికారులు స్పందించి రికార్డులను తారుమారు చేసిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు తారుమారు అయిన రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలన చేసి భూ కబ్జా చేసేవారి పై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి : ఆకుల మహేంద్ర రెడ్డి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తాయని నెహ్రూ యువకేంద్ర జిల్లా అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి పేర్కొన్నారు. నెహ్రూ యువకేంద్ర మరియు శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం కందుకూరు టి.ఆర్.ఆర్ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల మైదానంలో బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలు ఘనంగా జరిగాయి. ఈ క్రీడలలో వివేకా కాలేజీ, గాయత్రి కాలేజీ, టీ.ఆర్.ఆర్ కాలేజీల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆకుల మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలు ఆడడం వల్ల మనో ధైర్యాన్ని ఇచ్చి ముందుకు నడిపిస్తాయని తెలిపారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవా హృదయ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ యువత ఆటలు ఆడడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గి, ఆనందం తోపాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. వాలీ బాల్, షాట్ పుట్, రన్నింగ్, ఖోఖో పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మెన్ చక్కా వెంకట కేశవరావు, కొణిజేటి విజయకుమార్, చీదెళ్ళ కృష్ణ , టి ఆర్ ఆర్ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఓ. వెంకటేశ్వరరావు,వ్యాయామ ఉపాధ్యాయులు టి. సుబ్బారావు, కె.కరుణ్ కుమార్, పి. శ్రీనివాసరావు, సుబ్రమణ్యం, మంగతాయారు రవీంద్ర, నరసింహ, వేణుగోపాల్ రెడ్డి, ప్రేమ్ కుమార్ తదితరులు మరియు యువ క్రీడాకారులు పాల్గొన్నారు.

అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు

విశాలాంధ్ర -మనుబోలు:మనుబోలులో వెలసి ఉన్న శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామికి సోమవారం సందర్భంగా పంచామృతాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా సుర్తాని శ్రావణ్ అనూష వ్యవహరించారు. వందలాది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అర్చ కులు శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.

సావిత్రి భాయి పూలే జయంతికి ఉపాధ్యాయినికి ఘనసన్మానం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరులోని గుడ్ షెపర్డ్ ఇంగ్లీషు మీడియం హైస్కూలులో సుదీర్ఘ అనుభవమున్న టీచర్ సయ్యద్ ఆరీఫాకు నెల్లూరులో జరిగిన చదువుల తల్లి సావిత్రి బాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఘనంగా సన్మానించారు. భారతీయ తొలి మహిళా ఉపాధ్యాయురాలి జయంతి రోజున ఇంత ఘనంగా తనకు సన్మానం జరగడం ఉపాధ్యాయురాలిగా ఎంతో అనందాన్నిచిందన్నారు. ఆ మహనీయురాలి పేరున నన్ను సన్మానించడం గర్వంగా భావిస్తున్నానని ఆరీఫా తె లిపారు.గుడ్ షెపర్డ్ యాజ మాన్యం సహోపాధ్యాయులు ఆరీఫాను అభినందించారు.

ప్రజా పరిష్కార వేదికలో 9 అర్జీలు-తాహిసిల్దార్ నరసింహమ్

విశాలాంధ్ర-రాపూరు: రాపూరులో మండల కార్యాలయం లోని సమావేశ హాలులో తాహసిల్దార్ నరసింహమ్, మండల అభివృద్ధి అధికారిణి భవాని అధ్వర్యంలో ప్రజలు సమస్యల పరిష్కారంపై ప్రతి సోమవారం ప్రజా సమస్య పరిష్కార వేధిక (పివిఆర్ఎస్) నిర్వహించారు. అన్ని శాఖల అధికారులతో వారి వారి శాఖలలో జరిగిన పనులు గురించి జరగబోయే పనులు గురించి,వారి శాఖకు సంబంధించిన ప్రజల సమస్యల పరిష్కారంపై చర్చించారు. రెవెన్యూకు సంబంధించి 9 అర్జీలు వచ్చాయని త్వరితగతిన పరిష్కరిస్తామని తహసిల్దార్ నరసింహమ్ తెలియజేసారు.

క్రీడాకారిణికి ఎన్ఆర్ఐ సెల్ ఆర్థికప్రోత్సాహం.శాప్ చైర్మన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : శాప్ చైర్మన్ చొరవతో క్రీడాకారిణికి ఎన్ఆర్ఐ సెల్ ఆర్థికప్రోత్సాహం.శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు క్రీడారంగంలో సరికొత్త అధ్యయనానికి శ్రీకారం చుట్టిన శాప్ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న క్రీడాకారులకు ఎన్ఆర్ఐల ప్రోత్సాహం అవసరం నెల్లూరుకు చెందిన ఇంటర్నేషనల్ పారా అథ్లెట్ భవానీకి ఆర్థికప్రోత్సాహం అందించాలని ఎన్ఆర్ఐ సెల్‌ను కోరిన శాప్ చైర్మన్ రవినాయుడు తక్షణమే రూ.లక్ష విరాళం అందించిన ఎన్ఆర్ఐ సెల్అథ్లెట్ భవానీకి రూ.లక్ష ఆర్థికప్రోత్సాహం అందించిన ఎన్ఆర్ఐ శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎన్ఆర్ఐ సెల్ కోఆర్డినేటర్ రాజశేఖర్, దాత లగడపాటి సుబ్బారావుకు అథ్లెట్ భవానీ కృతజ్ఞతలు తెలిపారు.

పంచాయితీల ఆస్తుల రక్షణ కూటమి ప్రభుత్వానికే సాధ్యం

విశాలాంధ్ర-ముత్తుకూరు : గ్రామ పంచాయతీల ఆస్తులను గత వైసిపి నాయకులు స్వాహా చేశారని, పంచాయతీల ఆశలు రక్షించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని జనసేన సర్వేపల్లి సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. సోమవారం తోటపల్లి గూడూరు మండలం,పేడూరు రెవెన్యూ పరిధిలోని చింతోపు గ్రామపంచాయతీ సర్వేనెంబర్ 28 ప్రభుత్వ భూమి కోట్ల రూపాయలు విలువ చేస్తుందన్నారు.ఇది ప్రభుత్వ భూమిలేక దేవస్థానం భూమినా లేక ప్రైవేటు వ్యక్తుదా అనే విషయం సందిగ్ధములో కొట్టు మిట్టాడుతోందన్నారు.దీనికి సంబంధించి మండల రెవెన్యూ అధికారికి సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఒక వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందని తెలిపారు. సర్వేనెంబర్ 28 చింతాకు గ్రామానికి సంబంధించిన కోట్ల రూపాయలు విలువ చేసేటువంటి స్థలం ఎవరిదో పరిశీలించి ప్రభుత్వం అయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం దాన్ని కాపాడవలసిన బాధ్యత రెవెన్యూ అధికారుల ది అలా కానీ పక్షంలో ఆ భూమి ఎవరిది ఎక్కడ నుంచి వచ్చింది దానికి హక్కుదారులు ఎవరు? వీటన్నిటిని కూడా త్వరితగతిన పరిశీలించి ఆ సమస్యని పూర్తిస్థాయిలో తెలియజేయాలని చెప్పి మండల రెవెన్యూ అధికారులను కోరుతూ గ్రామపంచాయతీలలో పంచాయతీ భూములను ఎవరు ఆక్రమించినా వారిపై కఠిన చర్యలు తీసుకొని పంచాయతీ ఆస్తులను కాపాడుకునే విధంగా కూటమి ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందన్నారు. అదే విధంగా మండల అధికారులు కూడా అదే స్థాయిలో రెవెన్యూ సమస్యలన్నీ కూడా భూ సమస్యలన్నీ కూడా పరిష్కరించే విధంగా కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమినేని వాణి భవాని నాయుడు, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, అశోక్, స్థానికులు కల్తీ రెడ్డి శ్రీనివాసులు, సందూరి శ్రీహరి, రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన బిజెపి నేత

విశాలాంధ్ర-మనుబోలు:ఉమ్మడి రాష్ట్ర మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ని మనుబోలు మండలం వెంకన్నపాలెం బిజెపి నేత వాసిరెడ్డి రామిరెడ్డి నెల్లూరులోని బిజెపి కార్యాలయంలో కలసి బోకే శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పలు విషయాలను ఆయనతో చర్చించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఆయన ఆరా తీశారు. అదేవిధంగా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

అవాజ్ కమిటీ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-ఉదయగిరి : మండల పరిధిలోని బిజ్జంపల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. దేశంలోనే మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయులు సావిత్రి బాపూలే ఫాతిమా బేగం జీవిత చరిత్రల గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యా ర్థులకు అవాజ్ కమిటీ సభ్యులు బహుమతులు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన ఉపాధ్యాయులు నాయబ్ రసూల్ అవాజ్ కమిటీ మండల కార్యదర్శి నాయబ్ రసూల్ కమిటీ సభ్యులు ఫరీద్ భాష ,అన్వర్ బాలకృష్ణఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చేపల చెరువుల్లో చికెన్ వ్యర్థాలు :సురేష్నాయుడు

విశాలాంధ్ర-ముత్తుకూరు : చేపల చెరువులో కుళ్లిపోయిన చికెన్ వ్యర్థాలను వేయడం వల్ల ఆ ప్రాంత గిరిజనులు ఆ వాసనలు పీల్చి అనారోగ్యం పాలో అవుతున్నారని జనసేన సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని తాళ్లపూడి పంచాయతీలో గిరిజనులు నివాసం ఉన్న సమీపంలో ఉన్న చేపల చెరువులలో చేపలకు ఆహారంగా చెన్నై నుంచి లారీలలో కుళ్లిపోయిన చికెన్ వ్యర్థాలను తీసుకొని వచ్చి ఈ ప్రాంతంలో ఉన్న చెరువుల లోని చేపలకు ఆహారంగా కొందరు పెట్టుబడిదారులు వేస్తున్నారని, అందువల్ల కాలుష్యపూరితమైన గాలి వేచడం వల్ల ఆ ప్రాంతంలో ఉన్న గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని, అలాగే ఆ చెరువుల్లో నీటిని కాలువల్లోకి వదలడం వల్ల మూగజీవాలు తాగి మరణిస్తున్నాయని, ఆ నీరు సాగునీటి కాలువల ద్వారా పంట పొలాలకు చేరి పంట దిగుబడి తగ్గుతుందని, భూమి చౌడు భూమిగా మారిపోతుందని అందువల్ల రైతులకు కూడా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేపల చెరువుల సాగు చేయడం తాము వ్యతిరేకించడం లేదని అది కూడా వ్యవసాయ అనుబంధం పంటనని అయితే కుళ్ళిపోయిన వ్యర్థాలను తీసుకొని వచ్చి షాపులకు వేయడం మంచిది కాదని సూచించారు. ఇప్పటికైనా మత్సస్ శాఖ అధికారులు ప్రతి రెండు నెలలకు ఒక పర్యాయం చేపల చెరువులను పరిశీలించి అక్కడ రైతులు వాటికి వేస్తున్న ఆహారాన్ని పరిశీలించాల్సి ఉంటుందని తెలిపారు. మరో మారు ఇలా జరగకుండా మత్స్య శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. చెన్నై నుంచి వచ్చిన రెండు కుళ్లిపోయిన మాంసపు లారీలలో ఒకదానిని పట్టుకుని స్థానిక పోలీసులకు అప్పగించారు.ఈ కార్యక్రమంలో మండల జనసేన నాయకులు షేక్ రహీం తదితరులు పాల్గొన్నారు.

కండలేరు జలాశయం వరద కాలువ విస్తరణలో నిలిపివేసిన పనులు ప్రారంభించాలి-మిడతల

విశాలాంధ్ర-రాపూరు: మండలంలోని కండలేరు(తెలుగు గంగ) జలాశయం కాలువ పనులు,పెండింగ్‌లోని ముంపు పునరా వాస కేంద్రాలు నిర్మించాలని బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ తెలుగు గంగ పర్యవేక్షకులు ఇంజనీర్ రాధాకృష్ణ మూర్తికి విజ్ఞప్తి చేశారు. సోమశిల నుండి కండలేరుకు నీటిని తీసుకువచ్చే వరద కాలవను 12,000 క్యూసెక్కుల నుండి 24 వేల క్యూసెక్కులకు విస్తరించేందుకు పనులు ప్రారంభించి అర్థాంతంగా నిలిపివేశారు. 1300 కోట్లు విలువచేసే ఈ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రేగడిపల్లి దాచూరు, రత్నాపురం గ్రామాల పునరావా సానికి చాటగుట్లలో 50 ఎకరాల భూమి కేటాయించారు.వైసిపి ప్రభుత్వం ఆ పునరావాస కేంద్రాన్ని అడ్డు కోవడంతో స్థానికులు ఆ భూమిపై అభ్యంతరాలు తెలిపి ఉన్నారు. వారు అభ్యంతరాలు పరిష్కరించి ముంపు గ్రామాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాంకురు పునరావాస కేంద్రం స్మశాన స్థలం అయినందున 112 కుటుంబాలు, అందులో జీవించేందుకు సిద్ధంగా లేరు. వారికి ప్రత్యామ్నాయ భూమిలో పునరావాసం కేంద్ర ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.నెల్లూరు కండలేరు పునరావాస కేంద్రంలో కేటా యించిన స్థలంలో 150 అంకణాలుఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఆ భూమిని రక్షించాలని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లామని మిడతల రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నరాల సుబ్బారెడ్డి, నీలిశెట్టి లక్ష్మణరావు. నారాయణ యాదవ్, ప్రభాకర్ యాదవ్, కళ్ళు భాస్కర్, మునిసురేష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల షాపులను తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు

విశాలాంధ్ర-గుడ్లూరు : మండలంలోని అన్ని ఎరువులు, పురుగు మందులు, విత్తనాల షాపులను మండల వ్యవసాయ అదికారి గుడ్లూరు బి.రవికుమార్ సమక్షంలో వ్యవసాయ కమీషనరేట్ గుంటూరు నుండి వచ్చిన ఏడిఏ గోపాల్, ఏవో శివరాకృష్ణ తదితరులు తనికీలు నిర్వహించి డిస్ప్లే బోర్డ్, స్టాక్ రిజిస్టర్స్, బిల్ బుక్స్ అప్ డేట్ గా లేనివారికి తాకీదులు ఇస్తూ వ్యవసాయ శాఖ నిబంధనలకు అనుసరించి నాడుచుకొని వారికి వ్యాపార లైసెన్సులు రద్దు చేయబడునని హెచ్చరికలు జారీ చేశారు.

అన్నవరంలో పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర-జలదంకి : మండలంలోని అన్నవరం గ్రామంలో సర్పంచ్ గుమ్మడి మార్తమ్మ ఆధ్వర్యంలో,పంచాయతీ అధికారులు పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. గ్రామంలో జ్వరాలు ప్రబలి అనారోగ్యం పాలవుతున్నారనే విషయంలో ఆరోగ్య సిబ్బంది వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన విషయం విధితమే. ఏఎన్ఎం లు, పంచాయతీ కార్మికులు ప్రతి ఇంటికి వెళ్లి నిల్వ ఉన్న నీటిని పరిశీలించి దోమలు ప్రబలకుండా ఆ నీటిని పారబోస్తూ, డ్రై డే ప్రతిరోజు పాటించాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేస్తున్నారు. బావులలో క్లోరినేషన్ చేస్తూ, వీధులలో, మురికి చేరిన ప్రదేశాలలో బ్లీచింగ్ చల్లుతూ పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టిని పెట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుమ్మిడి మార్తమ్మ మాట్లాడుతూ గ్రామంలో జ్వరాలు అదుపులోకి వచ్చాయని, పరిస్థితులు చక్కబడుతున్నాయని ప్రజలకు అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తామని ఆమె తెలిపారు.

అబ్దుల్ అజీజ్‌తో ధుబోరి ఎంపీ రఖీబులు హుస్సేన్ భేటీ

దేశంలో 10 లక్షల టాప్ మెజారిటీతో గెలిచిన ఏకైక ఎంపీ హుస్సేన్

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌తో ధుబోరి ఎంపీ రఖీబుల్ హుస్సేన్ సోమవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, దేశంలో పది లక్షల టాప్ మెజారిటీతో గెలిచిన ఏకైక ఎంపీ రఖీబుల్ హుస్సేన్.పార్టీలు వేరైనా ఆయన మాకు సోదర సమానులు వారికి మేము ఆతిథ్యం ఇచ్చాం. అనేకమార్లు ఆయన అనేక శాఖల మంత్రిగా పనిచేశారు. ప్రజా ఆదరణ ఉంటే ఇలానే భారీ మెజారిటీ గల విజయం అందుతుందని అజీజ్ అన్నారు.

ఖాజావలిని పరామర్శించిన మేయర్

విశాలాంధ్ర- నెల్లూరు సిటీ : నుడా మాజీ డైరెక్టర్ షేక్ ఖాజావలి సతీమణి ఇటీవల మరణించారు . దీంతో నెల్లూరు మేయర్ స్రవంతి సోమవారం నెల్లూరు బాలాజీ నగర్ లోని ఖాజావలి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆమె మృతికి కారణాలను ఖాజా వలి నుంచి అడిగి తెలుసుకున్నారు.

నేడు మైనాపురంకు సోమిరెడ్డి రాక

విశాలాంధ్ర-ముత్తుకూరు : సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మంగళవారం మండలంలోని పైనాపురం చిన్న గిరిజన కాలనీకి వస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కార్యాలయం వేరువేరు ప్రకటనలో సోమవారం తెలియజేశారు. ఈ గిరిజన కాలనీని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దత్తత తీసుకున్న విషయం పాటకులకు విధితమే. వారిసమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తారని నాయకులు తెలిపారు.

ఇంటి స్థలాలకు అర్జీ ఇస్తే సచివాలయ సిబ్బంది ఇబ్బంది దివ్యాంగులు ఆవేదన

విశాలాంధ్ర -కావలి : కావలిలో సచివాలయంలో దివ్యాంగులు ఇంటి స్థలాలు కొరకు అర్జీ ఇస్తుంటే సచివాలయం సిబ్బంది ఇబ్బంది పెడుతున్నారు. స్వయంగా టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ఉపాధ్యక్షులు మండవ వెంకటరావు కావాలి వికలాంగుల హక్కుల వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి, కావలి వికలాంగుల కాలనీ ప్రెసిడెంట్ సిబ్బందితో మాట్లాడారు. అందులకే దివ్వంగులను అవమానించడం తగదు వారికి కావలసిన పనులను సానుకూలంగా పనిచేసిపెట్టాలని ఆర్డీవోను కోరగా వెంటనే స్పందించారు. ఈ కర్యమంలో మండవతోపాటు తల్లిబొయిన శ్రీనివాసరావు, ప్రళయకావేరి రాజు మరియమ్మ,కోడూరు సోమయ్య,గాలం మాలకొండయ్య, సుబ్రహ్మణ్యం కోడూరు సోమయ్య,సెట్టిపల్లి రామయ్య, భాషమొదలగువారు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడులు...నలుగురు అరెస్ట్

విశాలాంధ్ర -మర్రిపాడు : మండల పరిధిలోని నాగినేని కుంట అటవీ ప్రాంతంలో పేకాట స్థావరంపై ఆత్మకూరు సీఐ గంగాధర్, ఆత్మకూరు ఎస్ ఐ జిలాని, మర్రిపాడు ఎస్ఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం దాడులు చేశారు. జూదం ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద ఉన్న 12,000 నగదును స్వాధీనం చేసుకున్నారు.కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు.ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.